## నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికను సిద్ధం చేయాలి

### కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

6 లో




# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 22 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 6




# సుందర నగరంగా కరీంనగర్

**నగరంలోని 13 జంక్షన్లకు అత్యాధునిక డిజైన్లు**

**2.68 కోట్లతో నాలుగు జంక్షన్‌లకు భూమీ పూజ**

**-మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్, ఫిబ్రవరి21( మనంన్యూస్): కరీంనగర్ ను పరిశుభ్రమైన సుందర నగరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పౌర సరఫరాలు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.స్మార్ట్ సిటీ కరీంనగర్ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు హౌజింగ్ బోర్డు పరిదిలో గల ఓల్ పవర్ హౌజ్ జంక్షన్ వద్ద నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ 2.68 కోట్ల రూ తో 4 హైలాండ్ జంక్షన్ల సుంధ రీకరణ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. అనంతరం జంక్షన్ల డిజైన్లను పరిశీలించిఅధికారులకు ,కాం ట్రాక్టర్లకు సలహాలు సూచనలు చేస్తూఆదేశాలు జారీ చేశారు. జంక్షన్ల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ నగర సుందరీకరణ నేపథ్యంలో 13 హైలాండ్ జంక్షన్లను అత్యాధునిక డిజైన్లతో అభివృద్ధి చేస్తున్న ట్లు తెలిపారు. అన్ని హైలాండ్ జంక్షన్ల పనులను మార్చి మాసంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు . తెలంగాణలో హైదరాబాద్ తర్వాత కరీంనగరాన్ని 2వ అతిపెద్ద నగరంగా మార్చడమే మా ప్రధాన ధ్యేయం అన్నారు. నగర కూడళ్ళలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణన్ని కల్పించే విధంగా ఆధునిక డిజైన్లతో 13 కొత్త ఐలాండ్ ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలి పారు. 13 కూడళ్ళలో ఇప్పటి వరకు 7 కూడళ్ళ పనులకు టెం డర్లు పూర్తయి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మరో 6 కూడళ్ళకు టెండర్లను త్వరితగతిన పూర్తి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తెలంగాణ చౌక్, వన్ టౌన్, బొమ్మకల్ కూడళ్ల పనులు చురుకుగా సాగుతున్నాయని, అం దుబాటులో ఉన్న స్థలంలోనే కూ డళ్ళను ఆధునిక డిజైన్లతో గ్రీనరీ వాటర్ పౌంటెన్ చక్కటి లైటింగ్ సిస్టంతో గొప్పగా తీర్చి దిద్దుతు న్నామని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వే లాదికోట్ల రూపాయలను విడుదల చేస్తున్నారని స్పష్టం చేశారు నగ రంలోని ప్రధాన అంతర్గత రోడ్ల తో పాటు కూడళ్ళను కూడా స్మార్ట్ గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలి పా రు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ల ని ర్మాణ పనులు మిగతా 2లో..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

2 లో



## రాష్ట్రంలో మొదటి సారిగా ట్రాన్స్‌జెండర్‌కు రుణం మంజూరు

### కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): పీఎంఈజిపి పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ స్థాపన కోసం రాష్ట్రంలోనే ప్రథమంగా జిల్లాలోని ట్రాన్స్‌జెండర్‌కు సబ్సిడీ రుణం మంజూరి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన డిసిసి డి ఎల్ ఆర్ సి సమావేశంలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పథకం కింద స్వయం ఉపాధి కోసం ట్రాన్స్ జెండర్ కు రుణ మంజూరి పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రథమంగా కరీంనగర్ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్ ఆషాడం ఆశకు ఫోటోగ్రఫీ యూనిట్ స్థాపన కోసం 5 లక్షల రూపాయలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కరీంనగర్ శాఖ ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం ఇంకొక ట్రాన్స్ జెండర్ నక్క సింధుకు ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా పరిషత్ సిఇవో ప్రియాంక, జిల్లా లేటెస్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఎస్‌బిఐ ఏజిఎం శేఖర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్



నవీన్ కుమార్, పిడి మెప్మా రవీందర్, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవతకు మారు పేరు కెసిఆర్

**: మంత్రి గంగుల కమలాకర్**

**- 370 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం చూడాలన్న ధ్యేయంతో పేదలు , నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతకు మారుపేరని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ మండలాలకు చెందిన 370 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 70 లక్షల42 వేల920 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారుకు మంత్రి చీరను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా





రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఏ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రి గాని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలను అమలు చేయడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు కెసిఆర్ కిట్, ఆసరా పింఛన్లు, ఉచిత విద్య, కరెంటు, రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో పక్కనే మానేరు ఉన్న తాగు నీటి కోసం ఇబ్బందులు పడ్డామన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కరెంటు, నీటికి ఇబ్బంది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో అన్ని చెరువులు నింపడం వల్ల సమృద్ధిగా నీళ్లు ఉన్నాయన్నారు. గతంలో పనిచేసిన ప్రభుత్వాలు తెలంగాణ అభివృద్ధి కోసం పట్టించుకోలేదని అన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ వై.సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కరీంనగర్ ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సుందర నగరంగా కరీంనగర్

మొదటి పేజీ తరువాయి..

చురుకుగా సాగుతున్నాయని, సదాశివ పల్లి వద్ద కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు బిటి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. నగరాన్ని ఆనుకొని ఉన్న అప్రోచ్ రోడ్డు సాంకేతిక సమస్యలను పరిష్కరించామని త్వరలోనే బీటి రోడ్డు పనులు కూడా మొదలుపెడతామని అన్నారు.నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా భద్రతావలయాన్ని పటిష్ట పరుస్తామని ట్రాఫిక్ సిగ్నల్స్ సిసి కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు షరీఫొద్దిన్, నేతికుంట యాదయ్య ,ఆకుల పద్మ ప్రకాష్, కోల మాలతి సంపత్, బోనాల శ్రీకాంత్, బండారి వేణు, బుచ్చిరెడ్డి ,ఐలేంధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...

# గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికుల ఆందోళన

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి21 (మనం న్యూస్)ః గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అలుగునూరు చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింపకుండా కుట్ర పన్నింది. ఎంతో కాలం నుండి కనీస వేతనం 26వేల రూపాయలుగా నిర్ణయించాలని, కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకు 178 రూపాయలుగా కనీస వేతనం నిర్ణయించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్ వల్ల పిఎఫ్, ఈఎస్ఐ తదితర కార్మిక చట్టాలు సంక్షేమానికి నోచుకోని దుస్థితితో కార్మికులు ఆమడ దూరంలో నెట్టివేయబడ్డారన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని పోరాటం చేస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా జీవో 51 విడుదల చేసి 500 జనాభాకు ఒక కార్మికుని చొప్పున లెక్కించి వేతనాన్ని 8వేల500 నిర్ణయించడం సరైంది కాదన్నారు. జీవో 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు 15వేల600, కారోబార్, బిల్లు కలెక్టర్లకు 19వేల500 , కంప్యూటర్ ఆపరేటర్లకు 22 వేల 700 రూపాయలు వేతనాలు అందిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు మొరపెట్టుకుంటే నామమాత్రంగా వేతనాలు



పెంచి, గ్రామపంచాయతీ సిబ్బంది మెడకు ఊరికి తాడు బిగించారన్నారు. ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంచిన తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకుండా దళిత గిరిజన బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28వ తేదీ లోపు సమస్యను పరిష్కరించని పక్షంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి రాష్ట్ర రాజధానిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, కరీంనగర్ నగర అధ్యక్షుడు కవ్వంపల్లి రవి, జిల్లా అధ్యక్షులు రాచర్ల మల్లేశం, నాయకులు ఎడేల్లి సంపత్, అంజిరెడ్డి, మెరుగు సంపత్, కండే సదయ్య, అరవింద్, మహేష్, లక్ష్మి నారాయణ, జంపయ్య, కనకయ్య, లక్ష్మి, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి పాలసీదారుల సేవ కేంద్రం ప్రారంభం



చిగురుమామిడి, ఫిబ్రవరి 21,(మనం న్యూస్) : మండల కేంద్రంలో ఎల్ఐసీ పాలసీదారుల సేవా కేంద్రాన్ని మంగళవారం మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారులు, ఏజెంట్లు సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎం రవీందర్, కొమురవెల్లి ప్రేమ్‌సాగర్‌రెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్, లియాఫీ అధ్యక్షుడు బాపురావు, క్యాషియర్ సిహెచ్ లక్ష్మణ్, లంబాడిపల్లి సర్పంచ్ న ఆగేల్లి వకుల లక్ష్మారెడ్డి, భాస్కర్, అక్కు ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, జాగిరి రాజు, హక్కు ప్రభాకర్, సంపత్‌రెడ్డి, రవీందర్, పుల్లూరి రాజు, మాడ శ్రీనివాస్, సర్వర్‌పాషా, చిట్టెల మోహన్, మహమ్మద్ అబ్దుల్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ఫిబ్రవరి 21(మనం ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 146మంది లబ్దిదారులకు రూ.54,61,000ల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో ఎంపీపీలు జడ్పీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్‌లు, ఎంఎంసీ చైర్మన్‌లు, డైరెక్టర్లు, పట్టాణ ధ్యక్షు లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీ సీలు, కోఆప్షన్‌లు, ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, ఫిబ్రవరి 21(మనం ప్రతినిధి): మండలంలోని రాఘవాపూ ర్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 11లక్షల రూపాయలతో సీసీ రోడ్డుల నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మ నోహర్‌రెడ్డి భూమిపూజ చేసి మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి, జడ్పీటీసీ బండారి రాంమూర్తి, మండలపార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ దాసరి చంద్రారెడ్డి, సర్పంచ్ ఆడెపు వెంకటేశం, ఎంపీటీసీ తోట శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రామస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు కొమురయ్య, నాయకులు మల్లయ్య,రమేష్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తి కంటి ఆస్పత్రి సేవలు అభినందనీయం




కొత్తపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వి.విజయ్‌కుమార్ రాజు అన్నారు. రేకుర్తిలోని డాక్టర్ మాడేకర్ లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆసుపత్రి ప్రారంభించి 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి రిఫ్రాక్షన్ రూం, రోగులు వేచి యుండు గదులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరు పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రేకుర్తిలో డాక్టర్ మాడేకర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఉదార కంటి ఆసుపత్రి ఏర్పడింద న్నారు. 35 ఏళ్లుగా 7లక్షల 27వేల 892 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 89వేల324 మంది పేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు అందించిన ఘనత ఆసుపత్రికి దక్కుతుందన్నారు. గ్రామాలు, పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించడం గొప్ప పరిణామమన్నారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ కంటి వైద్య సేవలు విస్తరించడం శుభపరిణామమని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ రేకుర్తి ఆసుపత్రి మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఆసుపత్రి ట్రస్టు బోర్డు చైర్మన్ కొండ వేణుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ చైర్మన్ ఎం.విద్యా సాగర్ రెడ్డి, జిల్లా గవర్నర్ ఆర్.నారాయణరెడ్డి, ఎన్.వెంకటేశ్వర్రావు, ట్రస్టు బోర్డు సభ్యులు చిదుర సురేష్, ప్రకాష్పొల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా.టి.మురళీధర్ రావు, ఆసుపత్రి వైద్యులు విజయ్ దేశ్ముఖ్, పి.శ్వేత, ఎం.స్వాతి, కె.హారిక, స్వాతిశ్రీ, మహమూనా, విజిటింగ్ వైద్యులు తులసి ప్రియ, పావనిరెడ్డి, సింధు లతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిని ఘనంగా సన్మానించి ట్రస్టు బోర్డు సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి



కుమ్రంభీం అసిఫాబాద్, ఫిబ్రవరి 21( మనంన్యూస్): శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 284 వ జయంతి ఉత్సవాల ను జిల్లా కేంద్రంలో దిక్ష గురువు ప్రేమ్ సింగ్ మహరాజ్ బోగ్ బండర్ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ హేమంత్ సహదేవ్ రావు , అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ,ఆసిఫా బాద్ ఆదిలాబాద్ జడ్పీ ఛైర్మన్లు కోవ లక్ష్మీ, రాథోడ్ జనార్ధన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ మంత్రి అమర్ సింగ్, తిలవతజ డ్పిటీసీ అరిగేలా నాగేశ్వరరావు , ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ ఉత్సాహ కమిటీ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్, గౌరవ అధ్యక్షుడు రాథోడ్ శంకర్ నాయక్, కార్యదర్శి శివ ప్రసాద్ శ్యామ్, నాయక్అజ్మీర, ఆత్మరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 21( మనంన్యూస్): భారత స్వాతంత్ర సమరయోధుల్లో అగ్రసేనికి చెందినవారు భగత్ సింగ్ ఒకరిని ఉరికొయ్యకు తలవంచనీ ధీరత్వం,త్యాగానికి వెరవని వీరత్వం భగత్ సింగ్ సొంతమని వారి జీవిత స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు.మంగళవారం రోజున ముకుంద లాల్ మిశ్రా భవన్లో కామ్రేడ్ ఎడ్ల రమేష్ అధ్యక్షతన రెడ్ బుక్ డే ను నిర్వహించారు.భగత్ సింగ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని సామూహిక అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ పరాయి పాలన విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆదర్శ ప్రాయుడు భగత్ సింగ్ అన్నారు. 1848 ఫిబ్రవరి 21న కాజూ మార్క్స్,ఎంగిల్స్ రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో విడుదల చేశారని, అలాగే ఈరోజు ప్రపంచ భాషా దినోత్సవమని, లెఫ్ట్ రచయిత పన్సరే హత్య గావించబడ్డ రోజనీ ఈ సందర్భంగా రెడ్‌బుక్ డే ను వామపక్ష కమ్యూనిస్టు శ్రేణులు సామూహిక అధ్యయనం చేస్తున్నాయన్నారు.రచయితలపైన, జర్నలిస్టుల పైన మీడియా సంస్థల పైన, కవులు, కళాకారులు, సినిమాల పైన, కళారూపాల పైన, పాటల పైన, నటుల పైన కూడా దాడులు పెరిగాయన్నారు.ఇప్పటికైనా మౌనాన్ని వీడి గొంతు విప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుత సమాజంలో శ్రమజీవికి గౌరవం లేదని,దోపిడీ ద్వారా సంపాదించిన వారికే గౌరవం దక్కుతుండడం ఆవేదన కలిగిస్తుందన్నారు.ప్రపంచ మానవాళి మనగడకు చోదక శక్తిగా కమ్యూనిస్టు మేనిఫెస్టో ఉపకరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వర్ణ వెంకటరెడ్డి, జి రాజేశం, డి నరేష్, ఎస్ రజనీకాంత్,మక్కపెల్లి పూజ, తిరుపతి నాయక్, అరవింద్, మనోజ్,సురేష్, శారద తదితరులు పాల్గొన్నారు.

### హాత్ సే హాత్ జోడోను

## విజయవంతం చేయాలి

### డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ



శంకరపట్నం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో వచ్చే నెల 3వ తేదీన నిర్వహించనున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమ పథకాలు, న్యాయం జరిగేది కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు గోపగోని బసవయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి తిరుపతి, మండల సీనియర్ నాయకులు ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, తుమ్మేటి రాజిరెడ్డి, మొలంగూర్ బుచ్చయ్య, పంజాల వెంకటేష్ గౌడ్, కేశవపట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, వార్డు సభ్యులు శ్రీనివాస్, దుర్గపు తిరుపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఈసీ బృందం ప్రయోగ పరీక్షల పర్యవేక్షణ



కుమ్రంభీం ఆసిఫాబాద్,ఫిబ్రవరి( మనంన్యూస్): కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం నిర్వహించిన ప్రయోగ పరీక్షల ను డీఈసీ బృందం పర్యవేక్షించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధి కారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 6 కేంద్రాల్లో రెండు పూటలా నిర్వహించిన ప్రయోగ పరీక్షలు జనరల్ మరియు ఒకేషనల్ కోర్సులకు గాను విజయవంతంగా నిర్వహించబడ్డాయని తెలిపారు. డీఈసీ బృందం ఆసిఫాబాద్ పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షలకు సమాధాన పత్రాల కవర్లు, రికార్డులు, ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షా నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం మొత్తం 449 మంది విద్యార్థులకు గాను 399 మంది హాజరయ్యారు, 50 మంది గైర్హాజరయ్యారు, మధ్యాహ్నం మొత్తం 382 మంది విద్యార్థులకు గాను 362 మంది హాజరయ్యారు, 20మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల పర్య వేక్షణలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు నైతం శంకర్, తిరుపతి మరియు నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్ బోర్డు నియ మావళికి లోబడి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి సంబంధిత నివేదికలు బోర్డుకు పంపించారు.

## ఎల్ఎండి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ను పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కార్యాలయాన్ని పరిశీలించి, సిఐ రమేష్‌తో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను, పోలీస్ క్వార్టర్స్, గదులను, కమాండ్ కంట్రోల్ రూం తో పాటు సిసి కెమెరాలను పరిశీలించారు. జనరల్ డైరీ, రికార్డ్స్‌తో పాటు సిబ్బంది వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడు తూ ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్ రెడ్డి లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




రాయికల్, ఫిబ్రవరి21 (మనం న్యూస్): రాయికల్ పట్టణంలోని ప్రగతి హైస్కూల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం పిల్లలచే తెలుగు పద్యాలు, కవితలు, తెలుగు భాష తీయదనం తెలుగుజాతి గొప్పదనం పాట పై నృత్యం, వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బాలె శేఖర్ మాట్లాడుతూ ప్రపంచం లో ఎన్ని భాషలు నేర్చుకున్న మన మాతృభాషను మరిచిపోవద్దని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ, డైరెక్టర్ బాలె నిఖిల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గుట్టకు అక్రమ తవ్వకాలు

**- ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణానికి గుట్ట మట్టి**

**- రోడ్డు నిర్మాణ అంచనా వ్యయం రూ.మూడున్నర కోట్లు**

కోనరావుపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః ధనార్జనే ధ్యేయంగా మండలంలోని రెవెన్యూ గుట్టలను ధ్వంసం చేస్తూ మట్టిని విక్రయిస్తోన్న వారి ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి మూల వాగు ప్రాజెక్టు నుండి అజ్మీర తండ మీదుగా వట్టిమల్ల క్రాస్ రోడ్ వరకు రోడ్లు, భవనాల శాఖ నిధులు మూడున్నర కోట్ల వ్యయంతో రెండున్నర కిలోమీటర్ల డబుల్ తారు రోడ్డును నిర్మిస్తున్నారు. ఆ రోడ్డు నిర్మాణానికి కావలసిన మట్టిని సదరు కాంట్రాక్టర్ భూగర్భ గనుల శాఖ నుండి కానీ రెవెన్యూ శాఖ నుండి గాని ఎలాంటి అనుమతులు పొందకుండానే నిమ్మపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని దడేగుట్టను తవ్వి ఆ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇదే విషయమై సైట్ ఇంచార్జ్ వివరణ కోరగా తమకు కేవలం ఐదు నుంచి పది ట్రిప్పులు మొరం మట్టి మాత్రమే అవసరం పడతాయని, అందుకే ఆ గుట్టను తవ్విన మట్టితో రోడ్డును వేస్తున్నామని సమాధానం ఇచ్చాడు. అనుమతులు లేకుండా రెవెన్యూ గుట్టను



ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా



కోనరావుపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మూలవాగును ఆనుకొని ఉన్న మండలంలోని నిమ్మపల్లి, కొండాపూర్, వెంకట్రావుపేట, నిజామాబాద్, బావుసాయిపేట, మామిడిపల్లి, కనగర్తి గ్రామాల నుంచి ప్రతి రోజు ఆర్ధరాత్రి వేళ ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పోలీసులు నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ఇసుక అక్రమ రవాణా నిరాటంకంగా కొనసాగుతుండడంపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక అక్రమంగా తరలిస్తోన్న క్రమంలో వాహనాలు అతి వేగంగా నడపుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతున్నారు.

## స్వేరో ఫెలోషిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం



శంకరపట్నం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలనే ఉద్దేశ్యంతో స్వేరోస్ గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని స్వేరోస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాతంగి మారుతి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వేరోస్ ఆధ్వర్యంలో డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులకు స్వేరోస్ సంస్థ చేయూత అందిస్తుందన్నారు. స్వేరో ఫెలోషిప్ కోసం వచ్చే నెల మార్చి 5వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు, 12న ఇంటర్వ్యూ, 15వ తేదీన చెక్కులు, ల్యాప్ టాప్‌లను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్వేరోస్ అందిస్తున్న గొప్ప అవకాశాన్ని ఉన్నత విద్య చదివే, శంకరపట్నం మండలం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలకు స్వేరోస్ వెబ్ సైట్ ను సందర్శించి పూర్తి సమాచారం కొరకు 9866096139 నంబరులో సంప్రదించాలని సూచించారు.

## నాసాలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



మల్లాపూర్ ఫిబ్రవరి 21 ( మనం న్యూస్ ): మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన ఎడ్మలా శ్రీహన్ రెడ్డి (సోమా లింగారెడ్డి మనువడు) ఇటీవల వెలువడిన నేషనల్ ఏరోనాటికల్ అండ్ స్పెస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) ఫలితాల్లో ప్రపంచ స్థాయి మొదటి ర్యాంక్ సాధించగా మంగళవారం స్థానిక సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత శ్రీహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమా లింగా రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, గ్రామస్తులు ఎడ్మలా సునీల్ రెడ్డి, ముస్కెమ్ సంజీవ్ గౌడ్, సోమా నాగార్జున్ రెడ్డి, కొత్తూరి కిషోర్, ముత్యం రెడ్డి, నునవత్ రాజు నాయక్, మిట్టపెల్లి రాజారెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బైరి ఇందిరకు ఘన నివాళి



జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 21( మనం న్యూస్ ): ప్రముఖ రచయిత్రి, ఉపాధ్యాయురాలు శ్రీమతి బైరి ఇందిర మృతి సాహితీ రంగానికి తీరని లోటు అని ఆమె రచనలు ముందు తరాలకు ఆదర్శమని, ప్రకృతి, సామాజిక అంశాలపై సందించ్చిన రచనలు ప్రశంసనీయమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ లో జగిత్యాల కు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బైరి ఇందిర సంతాప సమావేశంలో ఆమె చిత్ర పటానికి సాహితీవేత్తలు పూల మాలలు వేసి, రెండు నిమిషా లు మౌనం వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత , ఉజ గిరి జమున, వంగ గీతారెడ్డి, లక్కారాజు ,శ్రీలక్ష్మి, ములస్థం లావణ్య, కల్లపెల్లి సరళ, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్, రుద్ర మాణిక్యం, మల్లారపు రాజు, మద్దెల ప్రభాకర్ పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ ను కలిసిన బిజెపి నాయకులు



తిమ్మాపూర్, ఫిబ్రవరి 21(మనం న్యూస్)అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా అక్షరయాన్ సంస్థ సారథ్యంలో మంగళవారం హైదరాబాద్ లో కవులతో, పుస్తక ప్రియులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండలానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా తిమ్మాపూర్ బిజెపి నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, మావురపు సంపత్, పబ్బ తిరుపతి, తదితరులు ఉన్నారు.

## మహా సభలను విజయవంతం చేయాలి

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి**




కరీంనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః ఈ నెల 23 నుండి 26 వరకు హైదరాబాద్ మహానగరంలో బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న ఆలి ండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 19వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉత్తర తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 83 సంవత్సరాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో జాతీయ మహాసభలకు, ఆతిథ్యం ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ మహాసభలకు దేశం నలుమూలల నుండి 500 మంది ప్రతినిధులు 20 దేశాల నుండి విదేశీ ప్రతీనిధులు, వామపక్ష, కమ్యూనిస్టు పార్టీల జాతీయ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేపధ్యం, పార్టీ బలోపేతం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి సమరశీల పోరాటాలకు సన్నద్ధం కానున్నట్లు వివరించారు. నిష్కలంక ధేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం భారతదేశంలో ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జాతీయ మహా సభలకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ శ్రేణులు, సుబాష్ చంద్రబోస్ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని జోజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, ఏఐఎస్‌బి జనరల్ సెక్రెటరీ గవ్వ వంశీధర్ రెడ్డి, టియుసిసి జిల్లా కన్వీనర్ శంకర్ కురువెల్లి, పార్టీ సభ్యులు లింగమూర్తి, ప్రశాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజరాజేశ్వరస్వామి రథోత్సవం



రాయికల్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు, బ్రహ్మోత్సవాల్లోభాగంగా మంగళ వారం శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భఃగా గంగా గౌరీశ్వర శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రథంలో భక్తి శ్రద్ధల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు రవి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బాల చంద్రశేఖర్, బిజెపి నాయకులు పరమేశ్వర్, బిజెవైఎం కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు

## డిఎంఎస్ (ఎలక్ట్రికల్) బిశ్వనాథ్ బెహరా

రామగిరి,ఫిబ్రవరి 21 మనం న్యూస్ ః విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలను తూచా తప్పక పాటించాలని,అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ(ఎలక్ట్రికల్),హైదరాబాద్ రీజియన్ బిశ్వనాథ్ బెహరా కోరారు. మంగళవారం ఆయన ఏఎల్పి గనిని సందర్శించారు. ముందుగా గని ఆవరణలో గల సబ్‌స్టేషన్ లోని ట్రాన్స్ఫారంలు,ఎర్త్ పిట్ మొదలగునవి పరిశీలించారు. అనంతరం సమావేశం మందిరం నుందు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు,ఉద్యోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం గని లోపలికి వెళ్లి పలు విద్యుత్ పరికరాలను,వాటి పనితీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్తును ఉపయోగించే సమయంలో రక్షణ సూత్రాలను తూచా తప్పక పాటించాలని,అందుకోసం రక్షణ పరికరాలను తప్పక వాడాలని(ధరించాలని),విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులను నిర్వహించాలని సూచించారు. వారికి ఏపీఏ జిఎం కే.వెంకటేశ్వర్లు చేపడుతున్న రక్షణ చర్యల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్ఓ టు జిఎం డి.బైద్య,ఏరియా రక్షణ అధికారి సిహెచ్.వెంకటరమణ,ఏరియా



వర్క్ షాప్ డిజీఎం ఎర్రన్న,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం.ఎస్ఓ ఎమ్ జనార్ధన్ లతో పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుండి హథ్ సే హథ్ జోడో యాత్ర

### పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



సుల్తానాబాద్,ఫిబ్రవరి 21 మనం న్యూస్ ః గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పల్లెకు విజ్ఞన్న అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర పోస్టర్‌ను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరామారావు ఆవిష్కరించారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పద్మనాయక కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలల్లో,ప్రతి గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో తొమ్మిదేళ్ల అవినీతి,ఆసమర్థ పాలకుల వైఖరిని ఎండకడుతూ,నియోజకవర్గంలోని అన్ని గ్రామాల వారి సమస్యలను అడిగి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం సుదీర్ఘంగా కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలు మా నాయకులు రాహుల్ గాంధీ స్ఫూర్తి తో కొనసాగుతుంది అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల



సుల్తానాబాద్,ఫిబ్రవరి 21 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దండి నారాయణ ఆర్థిక పరిస్థితిని గురించి స్థానిక కేసీఆర్ సేవాదళం నాయకుడు దాసరి సంపత్,కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి మండల జడ్పీటిసి బొద్దుల లక్ష్మన్‌కి చెప్పి, ఆర్థిక సహాయం అందించాలని కోరగా,వెంటనే స్పందించి కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్యల ద్వారా ఆర్థిక సహాయం పంపించిన లక్ష్మణ్‌న్నా అని పిలవగానే, వెంటనే స్పందించి తనకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన లక్ష్మణ్‌కి నారాయణ,కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,జిల్లా నాయకులు బింగి రాజు,రాయనవేని శ్రీనివాస్,పిట్టల నరేష్,దాసరి సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు ఏకరూప దుస్తులు

### ఎంపిక కొరకు అభిప్రాయ సేకరణ



రామగిరి,ఫిబ్రవరి 21 మనం న్యూస్ ః ప్రస్తుత చాలాకాలం నుండి అండర్ గ్రౌండ్,ఓపెన్ కాస్ట్,అపరేటర్స్,డ్రైవర్స్ మొదలగు అన్ని క్యాటగిరి లకు సంబంధించిన ఉద్యోగులకు యూనిఫారము క్లాత్ ఇస్తున్నారు. యాజమాన్యం ఇప్పటి జనరేషన్‌కు నచ్చేట్లు యూనిఫాం డ్రస్ ఎంపిక చేసేందుకు యూనియన్ నాయకులను ఉన్నత అధికారులను అభిప్రాయసేకరణకై కార్పొరేట్ అధికారులు మంగళవారం ఆర్జీ–3 జియం ఆఫీసు సందర్శించారు. మిరాయాల రాజిరెడ్డి టిబిజికె ఎస్ జనరల్ సెక్రటరీ,ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్యలు డిజియం సేఫ్టీ కార్పొరేట్ సోమయాజలు కి తమ అభిప్రాయాలను తెలిపారు. ఆర్జీ–3 జీఎం టి.వెంకటేశ్వరరావు చివరిగా యూనిఫాం ఎంపికపై కొన్ని సూచనలు చేసారు. యూనిఫారం పైననే అందంగా రేడియం స్టిక్కరింగ్ ఉంటే మంచిదని వారు సూచించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



చిగురుమామిడి, ఫిబ్రవరి 21,(మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన గ్రామ సర్పంచ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైరమన్ జంగా వెంకటరమణారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు తిరుపతి తదితరులు ఉన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు



ఎలిగేడు,ఫిబ్రవరి 21 మనం న్యూస్ ః ఎలిగేడు మండలం ముప్పరితోట గ్రామానికి చెందిన చీకటి కొమురయ్య గౌడ్ (50) గత కొద్ది సంవత్సరాలుగా పెద్దపల్లి పట్టణంలోని తాటిచెట్లను గీస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే నిన్న సోమవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకుజారి కింద పడడం జరిగింది. గమనించిన స్థానికులు వెంటనే కొమురయ్యగౌడ్‌ను కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. కొమురయ్యకు తలకు చేతులకు బలమైన గాయాలు తగిలాయి. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కొమురయ్యగౌడ్‌ను ప్రభుత్వం తక్షణ సహాయం కింద 15 వేల రూపాయలు అలాగే ఎక్స్‌గ్రేషన్ మంజూరు చేయాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారు చీకటి సంతోష్‌గౌడ్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

## కృత్రిమ చెయ్యి అందించిన రోటరీ క్లబ్

### హర్షం వెల్లబుచ్చిన సర్పంచ్ ప్రతిమ



రామగిరి,ఫిబ్రవరి 21 మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్ (రాంనగర్) కు చెందిన గాదె మొండయ్య కు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌కు చెందిన రోటరీ క్లబ్ వారు అందించిన బ్యాటరీతో పనిచేసే కృత్రిమ చెయ్యిని మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అందించారు. గతంలో జరిగిన ప్రమాదంతో మొండయ్య ఎడమ చేయి కోల్పోవడం జరిగింది. ఈ విషయాన్ని రోటరీ క్లబ్ డైరెక్టర్ శ్రీదేవికి సర్పంచ్ ప్రతిమ ఫోన్ ద్వారా తెలియజేయగా,వారు స్పందించారు. సుమారు రూ.20 వేల విలువ చేసే కృత్రిమ చెయ్యి అందించడం జరిగింది. ఇనాలి ఫౌండేషన్,జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు రవి మదభూష,లక్ష్మి వీసీరెడ్డి,డైరెక్టర్ శ్రీదేవి, జయ గుప్తా కు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బొంగురాల రవి,సెక్రటరీ పెండ్లి రమ్య, కరోబార్ కొండపర్తి శ్రీనివాస్,స్థానిక నాయకులు సందవేన కుమార్, బెజ్జాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌ను సద్వినియోగం చేసుకోండి



రామగిరి,ఫిబ్రవరి మనం మనం న్యూస్ ః గత కొన్ని మెయింటెనెన్స్ పనుల కోసం రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని ఈతకొలను అందుబాటులో లేని విషయం విధితమే,సివిల్ డిపార్టుమెంటు వారు అన్ని పనులు పూర్తిచేసి స్విమ్మింగ్ పూల్‌ను సర్వాంగసుందరంగ సిద్ధం చేసినట్లు యస్ ఇ సివిల్ పద్మరాజు తెలిపారు. రేపటినుంచి ఫీజు చెల్లించి మెంబర్షిప్ గల వారు ఈతకొలనును వినియోగించుకోవచ్చని ఒక ప్రకటనలో ఆర్జీ–3 యాజమాన్యం తెలియజేసింది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని సెంటినరీకాలనీ వాసులు పురుషులు,స్త్రీలు,పిల్లలూ ఈత నేర్చుకోవలసిందిగా కోరారు.

## ప్రజాగోస.. బిజేపి భరోసా



వీణవంక –ఫిబ్రవరి21(మనం న్యూస్): ప్రజాగోస..బిజేపి భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్‌కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయాలని, కరెంట్ కోతల వల్ల రైతులు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని అన్నారు.గ్రామంలో ఉన్న సమస్యల గూర్చి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలువుతున్నాయని, ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహరాజు, సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, సంది సురేందర్‌రెడ్డి, బొంగోని సదానందం, ఇప్పలపల్లి సర్పంచ్ విజయ శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కృష్ణరావు, యువమోర్చా నాయకులు మారం తిరుపతిరెడ్డి, మోర్తాల రఘువరణ్, బొంతల అమరేందర్, రాజు,నల్లకోమల్‌రెడ్డి, అనిల్‌గౌడ్,ప్రశాంత్‌పటేల్ తో పాటు పలువురు కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రుణ, బెట్టింగ్ యాప్‌లపై చర్యలు తీసుకోవాలి



వీణవంక –ఫిబ్రవరి21(మనం న్యూస్): దేశంలో వందల సంఖ్యలో రుణ,బెట్టింగ్‌యాప్‌లు పుట్టుకొస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం వాటిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని బిజేపి యువ మోర్చా నాయకులు మోర్తాల రఘువరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన హిమ్మత్‌నగర్ గ్రామంలో మాట్లాడుతూ మనిషి జీవితంలో డబ్బుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పేవ,మధ్య తరగతి ప్రజలు వారి తక్షణ ,స్వల్ప కాలిక అవసరాలకు అప్పులను రుణయాప్‌ల ద్వారా తీసుకుంటున్నారని సకలాంలో డబ్బులు చెల్లించిన వాళ్లను ఆ సంస్థలు వేధించడం ఏ మాత్రం తగ్గడంలేదని అన్నారు. వాటి ఆగడాలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయని, యాప్‌ల ఉచ్చులో చిక్కుకొని సామాన్యులు ,యువత ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ,తీసుకున్న డబ్బుకు వడ్డీతో సహా చెల్లించిన మరింత మొత్తం చెల్లించాలని బెధిరిస్తుండడంతో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతుండడం బాధాకరమన్నారు. 6వేల రూపాయల రుణానికి 60 వేలు చెల్లించినా ఇంకా కట్టాలని వెంట పడడంతో జిల్లాలో ఇటీవల కాలంలో పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో భూక్యా ఆకాష్ అనే యువకుడు కూడా యాప్ వేధింపులకు గురై మరణించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా కొన్ని రుణయాప్‌లను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, దాదాపు 200 పైగా నకిలీయాప్‌లను కేంద్రప్రభుత్వం నిషేదించిందని, మరికొన్ని అనుమతులు లేని యాప్‌లపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**కేసీఆర్ మేనమామగా మారి షాదీముబారక్, కల్యాణ లక్ష్మీ సహాయం అందజేత**

**-హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్**



చిగురుమామిడి, ఫిబ్రవరి 21,(మనం న్యూస్) : పేదింటి ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని, సీఎం కేసీఆర్ మేనమామగా మారి షాదీముబారక్, కల్యాణలక్ష్మీ పథకల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎనినకల ముందు కేసీఆర్ ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చారన్నారు. ఆసరా ఫించన్, రైతుల కోసం రైతు బందు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్, పేదల కోసం షాదీముబారక్, కల్యాణలక్ష్మీ వంటి అనే క పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో ఆడపిల్లలకు పెళ్లిలు చేయాలంటే తల్లిదండ్రులు ఆలోచించే పరిస్థితులు ఉండేవని, ఇప్పటి ఆ పరిస్థితులు పోయయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం



ఆడపడుచులకు రూ. లక్ష నూట పదహారు రూపాయాలు అందించి వారికి అండగా ఉంటారన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా మారాయన్నారు. అనంతరం 1449 లబ్దిదారులకు రూ. 13 కోట్ల 65 లక్షల 572లు విలువ చేసే చెక్కులను పంపిణీ చేయగా, 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 3 లక్షల 41 వేలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీటీసీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి, రైతు బాంధవుడు సాంబారు కొమురయ్య, రైతు సమన్వయ అద్యక్షులు పెనుకుల తిరుపతి, తహసీల్దార్ సయ్యద్ మొబిన్మహమ్మద్, ఎంపీడీవో నరసయ్య, సర్పంచులు సన్నిల వెంకటేశం, పెద్దపల్లి భవానీ అరుణ్‌కుమార్, కానుగంటి భూమిరెడ్డి, ముప్పిడి వ ఎంట నరసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకలు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మామిడి అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తాడేపల్లి తిరుపతిగౌడ్, రామోజి కృష్ణమాచారి తదితరులు ఉన్నారు.

## లేఅవుట్ లేని అక్రమ వెంచర్ తొలగింపు



కోనరావుపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో వ్యవసాయ భూముల్లో లే అవుట్ లేకుండా వేసిన అక్రమ వెంచర్‌ను మంగళవారం గ్రామపంచాయితీ అధికారులు తొలగింపజేశారు. గ్రామంలోని 726 సర్వేనెంబర్ లోని 7.02 ఎకరాలు, 738 సర్వేనంబరులోని 2.38 ఎకరాలతో కలిపి మొత్తం పది ఎకరాలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి ఎలాంటి అనుమతులు లేకుండానే విక్రయిన్నారని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కలెక్టర్ కు ఇటీవల ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన అధికారులు కోనరావుపేట ఎంపిఓ రాజు ఆధ్వర్యంలో లేఅవుట్ లేకుండా వేసిన అక్రమ వెంచర్ ను తొలగించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ లే అవుట్ లేకుండా వేసిన వెంచర్లలో భూములను ప్రజలు కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు. అలాంటి భూములు కొనుగోలు చేసిన వారికి నిర్మాణాల కోసం అనుమతులు మంజూరు కావని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలనూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి మోయిజుద్దీన్ పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికను సిద్ధం చేయాలి

**కరీంనగర్ కలెక్టర్ కర్ణన్**



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)ః రానున్న వేసవిలో నీటి సమస్యలు రాకుండా పక్కా ప్రణాళికతో సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ అధికారులతో నీటి ఎద్దడి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఎండి లో డెడ్ స్టోరేజి లోను ఇంట్రా, రూరల్ వాటర్ సప్లయి సజావుగా జరిగేలా చూడాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలను చేపట్టాలని, ఇందుకు చేపట్టవలసిన పనులకు అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలను సిద్దం చేసి పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పి సిఇవో ప్రియాంక, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎల్ఎండి ఈఈ పి.నాగభూషనం, హుజురాబాద్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ జె.రామ్ కుమార్, ఈఈ పిహెచ్ ఎస్.సంపత్ రావు, మిషన్ భగీరథ ఎఈ వంశీ తదితరులు పాల్గొన్నారు.